RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజా ప్రతినిధి
దినపత్రిక

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 130 శనివారం, మార్చి 08 2025 , పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

# మహిళల రక్షణకు పటిష్ట చర్యలు

## రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక దృష్టి

**హైదరాబాద్,మార్చి7:** ఇప్పుడు ఎక్కువగా సైబర్ క్రైమ్ ఫ్రాడ్ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్నాయి. కాబట్టి ప్రతి ఒక్క మహిళ కూడా జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమస్య వస్తే వెంటనే మా వాట్సాప్ నెంబర్ కి మెసేజ్ చేయండి... ఇప్పు డు మహిళలకు అండగా ఉంటుందని భరోసా ఇస్తు న్నారు .తెలంగాణలో మహిళల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేశాక మంచి ఫలితాలు వస్తున్నాయి. మహిళలకు అండగా అవి బాగా పనిచేస్తున్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా అనేక కార్యక్రమాలతో చైతన్యం చేపట్టారు. ఎపిలోనూ మహిళా శక్తి యాప్‌ను అందుబాటులోకి తీసుకునివస్తామని హోంమంత్రి అనిత ప్రకటించారు. గతంతో పోలిస్తే మహిళల రోణ విషయంలో ప్రభుత్వం కఠినంగానే వ్యవహరిస్తోంది. అయితే దేశవ్యాప్తంగా ఒకే తరహా కఠిన చట్టాలు రావాలి. అప్పుడే ప్రజల్లో భయం నెలకొంటుంది. ఇకపోతే షీ టీమ్స్ ఏర్పాటు





చేసినప్పుడు దీనిని బలోపేతం చేసి మహిళలకు అండగా నిలవడంలో ఐపిఎస్ అధికారి స్వాతి లక్రా కృషి ప్రశంసనీయం. సిటీ పోలీస్ తరపున షీటీమ్స్ బాగా పనిచేయడంతో అనేక రాష్ట్రాల్లో దీనిని విస్తరించారు. ఇదో రకంగా తెలంగాణ షీ




టీమ్స్‌కు దక్కిన గౌరవంగా చూడాలి.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలు చేపట్టారు

## తెలంగాణలో 21మంది
# ఐపీఎస్‌ల బదిలీ




**హైదరాబాద్,మార్చి7:**తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు సైతం స్థాన చలనం కల్పించారు. మిగిలిన 14 మంది ఎస్పీలను కూడా బదిలీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలంను నియమించారు. బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం, అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్. అలాగే ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా కూడా అదనపు బాధ్యతలు. సీఐడీ డీజీగా ఎం.శ్రీనివాసులు, వరంగల్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్, నిజామాబాద్ కమిషనర్‌గా సాయి చైతన్య, రామగుండం కమిషనర్‌గా అంబర్ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధు శర్మ, భువనగిరి డీసీపీగా అకాంక్ష యాదవ్, మహిళా భద్రతా విభాగం ఎస్పీగా చేతన, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్‌లు బదిలీ అయిన వారిలో ఉన్నారు.

## గుజరాత్‌లో నేడు అంతర్జాతీయ
# మహిళాదినోత్సవం
### మహిళా రక్షణలో పాల్గొననున్న ప్రధాని మోడీ

**గాంధీనగర్,మార్చి7:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్ లోని నవ్‌సారీ జిల్లాలో నిర్వహించబోయే ఉమె న్స్ డే వేడుకలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీసులే భద్రత కల్పించనుండటం విశేషం. ప్రధాని పాల్గొనే ఈ కార్యక్రమంలో కేవలం మహి ళా పోలీసు సిబ్బందితో భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఆ రాష్ట్ర మంత్రి హర్ష్ సంఘవి తెలిపారు.

# దగ్ధమైన గడ్డివాములను
# పరిశీలించిన బిఆర్ఎస్ బృందం



**వనపర్తి జిల్లా7 మన ప్రజా ప్రతినిధి:**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి,ఆదేశం మేరకు 5వ వార్డ్(వస్యతాండ) నందు బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్త జరపుల.తిరుపతి నాయక్, సంబంధించిన రెండు గడ్డి వాములు మరియు కందిపొట్టు వాము అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయినాయి.ఇట్టి గడ్డి వాములను బి.ఆర్.ఎస్ పార్టీ బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద గిరిజన రైతు అయిన తిరుపతి నాయక్ దాదాపు రూ, 80.000 నష్టం జరిగిందని, ఇది దురదృష్టకరం అని అన్నారు.ప్రభుత్వం విచారణ చేసి బాధితున్నీ ఆదుకోవాలని కోరారు.తక్షణ సహాయంగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్స్ వసంత శ్రీనివాసులు, శాంతి రమేష్ నాయక్ బాదితునికి రూ,5000 అందించారు .పరిశీలించిన వారిలో, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఎస్.టి.సెల్ వైస్ ప్రసిడెంట్ రాజు నాయక్, గోపాల్ నాయక్, పూల్య నాయక్, మన్నే నాయక్, ఖండే నాయక్, తారకమ్మ, మారగోని, శివ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# చైతన్య పరిచే కనువిప్పు






**మనప్రజాప్రతినిధి//చేర్యాల:**చేర్యాల సిఐ శ్రీను, మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి బ్యాంక్ అధికారులు ఎవరు కూడా నేరుగా ఫోన్ చేయరు ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలి ఏదైనా అవసరం ఉంటే మనమే బ్యాంకుకు వెళ్లి నిజానిజాలు తెలుసుకోవాలి మూఢనమ్మకాలు,రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్ధాలు, మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, ప్రసాద్, కనకయ్య నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్వీట్

### అమెరికా నుంచి వేరే దేశానికి వెళ్లిన ప్రభాకర్‌రావు, శ్రవణ్‌కుమార్




**హైదరాబాద్,మార్చి7:** తెలం గాణ లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. కీలక నింది తులుగా ఉన్న మాజీ ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసి న ప్రభాకర్ రావు, ఒక మీడియా సంస్థ అధినేత శ్రవణ్ కుమార్ అమెరికా నుంచి మరో దేశానికి వెళ్లినట్టు అధికారులు గుర్తిం చారు. రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేయడానికి కావల్సిన ప్రక్రియను సీఐడీ పూర్తి చేసి సీబీ ఐకి అందజేసింది. త్వరలోనే సీబీఐ రెడ్ కార్న ర్ నోటీసులు ఇవ్వనుంది. రెడ్ కార్నర్ నోటీస్ సీబీఐ ఇవ్వగానే ఏ దేశంలో ఉన్న దొరికిపోతారని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాద్ పోలీసులు పంపిన రెడ్ కార్నర్ నోటీస్ వినతిని సీబీఐకి సీఐడీ పంపించింది. కాగా.. ఈ కేసులో నిందితులుగా ఉన్న ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్ అమెరికాలో తలదాచుకున్న విషయం తెలిసిందే. వీరిని విచారణ జరిపితే ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు వాస్తవాలు బయటపడతాయని హైదరా బాద్ పోలీసులు భావించారు. అయితే వారిని అమెరికా నుంచి హైదరాబాద్ రప్పించేందుకు.. అలాగే వీరిద్దరినీ తమకు అప్పగించాలని ఇప్పటికే సీబీఐకి సీఐడీ అధికారులు లేఖ రాశారు. సీబీఐకు కావాల్సిన సమా చారాన్ని అందజేశారు. సీబీఐ రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చిన తర్వాత అమెరికాలో ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకోవాలనే ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పుడు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు అమెరికా నుంచి వేరొక దేశానికి పారిపోయారని సమాచారం ఉంది. దీంతో హైదరాబాద్ పోలీసులు, సీఐడీ అధికారులు దీనిపై దృష్టి సారించారు. సీబీఐకి మరో లేఖను రాసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చేందుకు ఇప్పటికే ప్రక్రియ అంతా పూర్తి అయ్యింది. హైదరాబాద్ పోలీసులు సీఐడీకి సమాచారం ఇస్తే.. ఆ ప్రక్రియను పూర్తి చేసిన సీఐడీ.. దాన్ని సీబీఐకి అంద జేసింది. రెడ్ కార్నర్ నోటీ సు ఇచ్చే అధికారం సీబీఐకి ఉన్న నేపథ్యంలో ఈ వారంలోనే రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వ నున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారి రెడ్ కార్నర్ నోటీసులు ఇస్తే నిందితులు ఏ దేశంలో ఉన్నా కూడా వారిని కస్టడీలోకి తీసుకునే ఛాన్స్ ఉం టుంది. గత కొంతకాలంగా ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముందుకు సాగని పరిస్థితి.



### మహిళలకు సానుభూతి కాదు..
# సాధికారత అవసరం
### కేసు విచారణ సందర్భంగా మహిళా జడ్జి వ్యాఖ్య

**న్యూఢిల్లీ,మార్చి7:**మహిళలకు సానుభూతి కాదని, సమాజంలో సాధికారత అవసరమని సుప్రీంకోర్టు శుక్రవారం వ్యాఖ్యా నించింది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా జడ్జీలలో ఒకరైన జస్టిస్ ఎం.త్రివేది మౌఖికంగా వ్యాఖ్యానించారు. బాధితురాలి పట్ల అందరి సానుభూతి ఉందని లైంగిక వేధింపుల కేసు విచారణ సందర్భంగా నిందితుడి తరపున వాదిస్తున్న న్యాయవాది సమర్థి స్తుండగా.. జడ్జి ఖండించారు. 'మహి ళలకు సానుభూతి అవసరంలేదు.

# ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన



**మనప్రజాప్రతినిధి//చేర్యాల:**చేర్యాల మండలం రాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో అభివృద్ధి కాంగ్రెస్



ప్రభుత్వం తోనే సాధ్యమని, అన్ని హామీలను నెరవేరుస్తూ ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు, రెండువందల యూనిట్లు లోపు సున్నా కరెంట్ బిల్లు, ఇలా అన్ని హామీలను నెరవేరుస్తూ ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం రేవంత్ రెడ్డి కి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగంరెడ్డి,చేర్యాల మండలాధ్యక్షుడు కొమ్ము రవి, పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదం అదుపుతప్పి పల్టీ కొట్టిన పోలీస్ వాహనం



రోడ్డు ప్రమాదంలో డిఎస్పీ మృతి

**మన ప్రజా ప్రతినిధి కొండపాక /కుకునూరుపల్లి మండల్:**విధి నిర్వహణ అనంతరం తిరిగి హైదరాబాద్ వస్తుండగా, చిన్న కిష్టాపూర్ స్టేజ్ వద్ద జరిగిన ప్రమాదంలో డీఎస్పీ మృతి చెందాడు. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం పి టి సి మేడ్చల్ నందు వైస్ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వర్తిస్తున్న జవహర్ లాల్ (50) శుక్రవారం నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామ శివారులో నిర్వహించిన ట్రైనర్స్ ఫైరింగ్ టెస్ట్ కు హాజరై తిరిగి మేడ్చల్ కు వెళ్తుండగా మార్గమధ్యలో కుకునూరు పల్లి మండలం చిన్న కిస్టాపూర్ గ్రామం నుండి కారు అకస్మాత్తుగా రాజీవ్ రహదారి పైకి రాగ డీఎస్పీ ప్రయాణిస్తున్న పోలీసు ఇన్నోవా కారు కి ఢీకొట్టడంతో, ఇన్నోవా కారు బోల్తా బోల్తా కొట్టుకుంటూ అడ్వర్టైజ్మెంట్ సూచిక బోర్డును తగిలింది. కారు లో ప్రయాణిస్తున్న డీఎస్పీ తో పాటు ఇద్దరు తీవ్ర గాయాలవ్వగా, సమాచారం అందుకున్న కుకునూరు పల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులని ఆర్.వి.యం ములుగు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ డిఎస్పి మృతి చెందినట్లు కారు డ్రైవర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.








# అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

**ప్రజా ప్రతినిధి. తిరుపతి జిల్లా. :**రేపు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గౌరవ తిరుపతి జిల్లా ఎస్ పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఈరోజు శ్రీ సిటీలో గల ఆల్ స్టామ్ మరియు త్రినాథ్ కంపెనీలలో గల మహిళలకు ముందుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మహిళ భద్రత పట్ల మహిళలకు గల హక్కులు, చట్టాల గురించి వివరిస్తూ, సమాజంలో మహిళలపై జరుగుతున్నటువంటి నేరాల గురించి తెలియజేస్తూ, ఆ నేరాల గురించి వారికి రక్షణ చట్టాల గురించి వివరిస్తూ, కుటుంబంలో, సమాజంలో మహిళల బాధ్యతల గురించి వివరిస్తూ, వారి నుండి విలువైన సలహాలు, సూచనలు పొందుతూ,ఆ కార్యక్రమములో భాగంగానే ప్రస్తుతం సమాజంలో




విపరీతంగా జరుగుతున్న సైబర్ క్రైమ్ గురించి వివరిస్తూ, ఆయా కంపెనీలలో గల మహిళ భద్రత కమిటీల సభ్యుల గురించి విచారించుకొని రావడం జరిగింది.. ఈ కార్యక్రమంలో లు మరియు మహిళా అధికారులు తో పాటుగా శ్రీసిటీ డిఎస్పి



గారైన పైడేశ్వర్ రావు, సిఐ శ్రీనివాసులు రావు,ఎస్సై హరిప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఆయా కంపెనీలో బాగా పనిచేసినటువంటి మహిళ అధికారులని గౌరవ డిఎస్పీ అభినందించడం జరిగింది.

# ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలను అదించడమే లక్ష్యం : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే చత్తీస్గడ్ రాష్ట్రం నుండి మొదటిసారి వాలీబాల్ టోర్నమెంట్లో అధిక సంఖ్యలో పాల్గొన్న క్రీడాకారులు చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా :**చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 5 వ తేదీన మొదలయిన మండల స్థాయి వాలీబాల్ పోటీలు శుక్రవారం రోజు ముగిశాయి.ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్గొన్నారు.ఎస్పీ తో పాటు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ కూడా పాల్గొన్నారు.మూడు రోజులు పాటు జరిగిన ఈ మండల స్థాయి వాలీబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర సరిహద్దులోని చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన ఏజెన్సీ గ్రామాల నుండి వాలీబాల్ జట్లు పాల్గొన్నాయి.ఈ పోటీలలో మొత్తం 56 టీమ్ లు పాల్గొన్నాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు స్థానిక ప్రజలు ఉత్కంఠ భరితంగా సుందరయ్య కాలనీ మరియు పెద్ద ఉట్లపల్లి జట్ల మధ్య సాగిన మ్యాచ్ ను ఆసక్తితో తిలకించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకు



చేరుకొని ఈ ప్రాంతానికి,జిల్లాకి,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు.మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు ప్రధానంగా విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలను ఏజెన్సీ ప్రాంతాల్లో ని ప్రజలకు అందేలా కృషి చేస్తూ వారికి మరింత చేరువయ్యేలా పోలీసు శాఖ తరపున అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఇందులో భాగంగానే ఈ క్రీడా పోటీల ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొని విజేతలుగా నిలిచిన జట్లకు అభినందనలు తెలియజేసారు.ఏజెన్సీ ప్రాంతాల్లో క్రీడల పట్ల ఆసక్తి మరియు మక్కువ ఉన్న క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు పోలీసులు శాఖ తరపున ఏర్పాటు చేస్తున్న ఇలాంటి క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ-చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతా



ల్లో నివసించే యువకులు అధిక సంఖ్యలో ఈ పోటీలలో పాల్గొనడం చాలా ఆనందకరంగా ఉందని తెలిపారు.నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయారని అన్నారు.జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ఆదివాసీ ప్రజలకు అండగా ఉంటుందని,నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి ఎలాంటి సహాయ సహకారాలు అందించొద్దని సూచించారు.అనంతరం ఈ పోటీలలో మొదటి బహుమతిని గెలుచుకున్న చీమలపాడు,రెండవ బహుమతిని గెలుచుకున్న సుందరయ్య కాలనీ, మూడవ బహుమతిని గెలుచుకున్న పెదుట్లపల్లి మరియు నాల్గవ బహుమతిని గెలుచుకున్న మామిడిగూడెం జట్లకు జిల్లా ఎస్పీ తమ చేతులమీదుగా బహుమతులను అందజేశారు.ఈ వాలీబాల్ పోటీలను ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన చర్ల పోలీసులను మరియు సహకరించిన పీడి,పిఈటి లకు ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సి ఆర్ పి ఏఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్,చర్ల సిఐ రాజువర్మ ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ మరియు తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం:**తిరుపతి, మార్చి 8, 2025: ఎస్ఓఎస్ చిల్డ్రన్స్ విలేజ్ ఇండియా, తిరుపతి ఆధ్వర్యంలో యర్పేడు వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్పేడు, శ్రీకాళహస్తి మండలాల నుండి 100 మంది మహిళలు మరియు ఎస్ఓఎస్ పాల్గొన్నారుఈ వేడుకకు రిటైర్డ్ ప్రొఫెసర్ శ్రీమతి లక్ష్మమ్మ, మానసిక నిపుణులు డా. సుధాకర్, డీసీసీబీ బ్రాంచ్ ఇంచార్జ్ మేనేజర్ దీపారాణి, ఫీల్డ్ ఆఫీసర్ రమేష్ గౌరవ అతిథులుగా విచ్చేశారు. అతిథుల ప్రేరణాత్మక ప్రసంగాలు ప్రొఫెసర్ లక్ష్మమ్మ మహిళల విద్య, ఆర్థిక స్వావలంబన, స్వయం సహాయ సంఘాల్లో వారి భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించారు. "ఒక మహిళ విద్య, ఆత్మవిశ్వాసం ద్వారా బలపడితే, ఒక కుటుంబాన్ని, సమాజాన్ని కూడా అభివృద్ధి చేయగలదు," అని పేర్కొన్నారు. మహిళలు తమ హక్కుల గురించి అవగాహన పెంచుకోవాలి, పరస్పరం సహాయ సహకారాలు చేసుకోవాలి అని ఆమె సూచించారు. డా. సుధాకర్ మహిళల మానసిక



ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యత గురించి చర్చించారు. "మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు తమ మానసిక ఆరోగ్యాన్ని కూడా సమతుల్యం చేసుకోవాలి," అని సూచించారు. ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడం, ఆందోళనను ఎదుర్కోవడం, సహాయం పొందడం వంటి అంశాలపై మార్గదర్శకాన్ని అందించారు. అదనంగా, గృహ హింస, సామాజిక ఒత్తిడులు




వంటి సమస్యలపై చర్చించి, మహిళలు తమ గొంతుస్వరం వినిపించాలని, సహాయం కోరడానికి వెనుకాడవద్దని ప్రోత్సహించారు.కార్యక్రమం చివర్లో మహిళల అనుభవాల పంచుకోలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే చర్చలు నిర్వహించాయి. చిల్డ్రన్స్ విలేజ్ ఇండియా మహిళా సాధికారత, విద్య, ఉపాధి అవకాశాల కల్పన, మానసిక ఆరోగ్య అభివృద్ధికి కట్టుబడి ఉంది అనే సందేశంతో ఈ వేడుక ముగిసింది.అలాగే, ఎఫ్ఎస్పీ లోకేషన్ ఇన్ఛార్జ్ వి. సత్యనారాయణ, సహోద్యోగులు మునిరత్నం, జయలక్ష్మి, మాధవి, వెంకటరమణ పాల్గొన్నారు.


# విద్యుత్ ఆదా చేయని పంచాయితీ

**..వీధిలైట్లు రాత్రి పగలు వెలగడం ఎందుకు**
**...ప్రభుత్వం కరెంటు శాఖ వెంటనే జోక్యం చేసుకోవాలి**
**...నేడు నిర్లక్ష్యం రేపు చీకటి**
**...కరెంటు ఆదా మనందరి బాధ్యత**

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**ఎండాకాలంలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉండడంతో ప్రభుత్వం ఇతర రాష్ట్రాల నుండి అధిక ధరలకు కరెంటును కొనుగోలు చేసి ప్రజలకు అందిస్తోంది. ఇలాంటి సమయంలో విద్యుత్ వినియోగంలో నిర్లక్ష్యం నిరుపయోగమైన దుబారా తీవ్రమైన సమస్యగా మారుతుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా దుద్దెడ గ్రామంలో పగలు రాత్రి అనే తేడా లేకుండా వీధి లైట్లను వెలిగించి ఉంచడం నిరుపయోగంగా కరెంటును వృథా చేయడం వంటి ఘటనలు జరుగుతున్నాయి, ప్రజల కష్టార్జితపు పన్నులతో గ్రామపంచాయతీ నిధులు మంజూరు చేస్తున్న ప్రభుత్వం ఆ నిధులను సమర్థవంతంగా ఉపయోగించాలని దృష్టితో విద్యుత్ వినియోగాన్ని క్రమబద్ధీకరించాలని చూస్తోంది. కానీ గ్రామ పంచాయతీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అవసరంలేని సమయంలో కూడా వీధిలైట్లను ఆర్పకుండా ఉంచడం, దీనికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. అందరూ కరెంటును సరైన విధంగా వినియోగిస్తే కరెంటు కోతల సమస్య తలెత్తదని సూచిస్తున్నారు. గ్రామపంచాయతీ తమ బాధ్యతను నిర్వర్తించకపోవడం వల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం పెరుగుతోంది, ఈ కరెంటు ఖర్చును



భరించడానికి ప్రజల పన్నులే ఉపయోగపడుతున్నాయి, అయితే గ్రామపంచాయతీ ఇష్ట రాజ్యాంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిధులను పట్టించుకోకపోవడం నిరుపయోగంగా విద్యుత్ వృథా అవ్వడాన్ని పట్టించుకోకపోవడం చాలా బాధాకరమైన విషయం, వీధి లైట్లు నిర్వహణ లేకుండా పగలు వెలిగిపోవడం, కరెంటు ఆలా చేయడంలో జాగ్రత్తలు పాటించకపోతే భవిష్యత్తులో కరెంటు కొరత మరింత తీవ్రంగా మారే ప్రమాదం ఉంది. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, కరెంటు శాఖ అధికారులు



ప్రభుత్వ పెద్దలు ఈ నిర్లక్ష్య దోరణాని అరికట్టడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి, ముఖ్యంగా గ్రామపంచాయతీ విద్యుత్ వినియోగంపై నిరంతరంగా గమనిస్తూ అవసరంలేని కరెంటు వినియోగాన్ని తగ్గించేలా చర్యలు చేపట్టాలి. విద్యుత్ అనేది విలువైన వనరు, దీని వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడం మనందరి బాధ్యత. ప్రభుత్వం విద్యు త్ వినియోగంపై పగడ్బందీగా నియంత్రణ విధి స్తేనే ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించగలదు. గ్రామపంచాయతీ తమ బాధ్యత ను నెరవేర్చకపోతే, ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, ఇకనైనా గ్రామపంచాయతీ అధికారులు కళ్లెం వేయకపోతే, భవిష్యత్తులో విద్యుత్ కొరత మరింత తీవ్రమవ్వడం ఖాయం.

## ధమక్కపల్లి పాఠశాలలో
# స్వయం పరిపాలన



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**ధమక్క పల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డి ఈ ఓ గా వెలికట్ట నక్షత్ర, ఎంఈఓ గా తోకల దిలీప్, హెచ్ఎం గా సాహిత్య, ఉపాధ్యాయులుగా ప్రవర్తన, లాస్య, శ్రీవాణి, పల్లవి, అభినవ్, ఉదయ్, భాను పి ఈ టి వంశీ, సహాయకుడిగా రిషిత్ వ్యవహరించారు. మండల నోడల్ అధికారి పెద్ది విటల్ పాల్గొని మాట్లాడుతూ స్వయం పాలనతో బాధ్యతలు తెలుస్తాయన్నారు, కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు నర్రా రామచంద్రారెడ్డి, శ్రీధర్, పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**కమిషనర్ కార్యాలయం ఖమ్మం గ్రాడ్యుయేషన్ డే అనేది చిన్న పిల్లలకు పాఠశాల జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ అన్నారు.శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ...చిన్నారులు తమ ప్రాథమిక దశ విద్యను పూర్తి చేసి, తదుపరి దశకు దాటడం కోసం జరుపుకునే ఈ వేడుక రోజు చాలా జ్ఞాపకశక్తిని కలిగించే క్షణాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా చిన్నారులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, లక్ష్య సాధన దిశగా కృషి చేస్తారని అన్నారు .చిన్నారులకు గ్రాడ్యుయేషన్ ధృవపత్రాలు అందజేశారు.కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## అమ్మవారికి
# కొబ్బరికాయల సమర్పణ



**శ్రీశైలం మార్చి 7 (మన ప్రజా ప్రతినిధి):** చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున ( ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 13 న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది.అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా శుక్రవారం (07.03.2025) అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు, కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.


## మోడీ ప్రతిష్టాత్మకంగా పెట్టిన జన ఔషధీ పథకం కింద 5000 మెడికల్ షాపులు ఏర్పాటు.....





**ప్రజా ప్రతినిధి శ్రీకాళహస్తి మండలం:**నరేంద్ర మోడి జన ఔషధి పథకం ద్వారా దేశంలో కొత్తగా 5000 మెడికల్‌షాపులను ఏర్పాటు చేసి వాళ్లకి ఉపాధి లభించడమే కాకుండా పేదలకు మందుల ఖర్చు మిగులుతుంది.ప్రధాని ఇకపై దేశంలోని వైద్యులందరు జనరిక్ మందులనే ఇవాలనీ, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.గత 10సంవత్సరాల కాలంలో నరేంద్ర మోదీ గారు ఈ జెనరిక్ మెడిసెన్ను ప్రవేశపెట్టి ప్రజలందరికి 50%-90% మందులు నాణ్యమైన ధరకే ఇవ్వడం జరిగిందిస్థానిక ఏరియా హాస్పిటల్ నందు సూర్య వారి మిత్రబృందం ఏర్పాటు చేసిన జనరిక్ మెడిసిన్స్ అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మన ప్రజా ప్రతినిధి//కొత్తపల్లి మార్చి7:** నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం నిడ్జింత గ్రామం రవితేజ మోడల్ స్కూల్, స్వయం పరిపాలన దినోత్సవం శుక్రవారం రోజు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కలెక్టర్ గా సిరిజ, ప్రిన్సిపాల్ గా గణేష్, డిఈఓ అశ్విని, ఎంఈఓ, బలరాం, కరాస్పాండెంట్ నవ కార్తీక్, ప్రధానోపాధ్యాయుడు గణేష్, మరి కొంతమంది ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. పాఠశాల ప్రధానోఉపాధ్యాయులు సిద్దు చారి, కరస్పాండెంట్ సుభాన్ రెడ్డి, మహేష్, రవికుమార్, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన జిల్లా పంచాయతీ యాదయ్య





**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 08:**చేగుంట మండలం ఉన్న ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య సందర్శించారు, అనంతరం ఎంపీడీవో చిన్నారెడ్డి తో కలిసి మండలంలో ఉన్న వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు , సమావేశం అనంతరం అనంతసాగర్ గ్రామ పంచాయతీ కార్యాలయన్ని సందర్శించి గ్రామంలో పన్నుల వసూలు, నీటి సరఫరా, పారిశుద్ధ్య పనులను ప్రత్యేకంగా పరిశీలించారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ జిల్లా లో ఎల్ఆర్ఎస్ 2020 పథకం కింద ప్రజలు మార్చ్ 31 వ తారీకు వరకు చెల్లిస్తే వారికి 20% శాతం రిబేట్ వర్తిస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో చేగుంట ఎంపీడీవో చిన్నారెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 07:**మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని జేత్రం తండ లో దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో వారి ఆదేశాల మేరకు 10 లక్షల సీసీ రోడ్ పనులను ప్రారంభించిన చేగుంట మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వడ్లనవీన్ కుమార్,ఈ కార్యక్రమం మాజీసర్పంచ్ కాశబోయిన భాస్కర్,మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,మండల ఎస్టీసెల్ అధ్యక్షులు ఫకీర్‌నాయక్,మండలయూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మలసురేష్,తండనాయకులు హనుమంతు,లక్ష్మణ్,రమేష్,టిక్య పాల్గొన్నారు

# సాయి నగర్ ఫ్రెండ్లీ బ్రాందీ షాపు లైసెన్స్ ను రద్దు చేయాలి

## ఏ ఐ వై ఎఫ్ డిమాండ్

### బ్రాందీ షాప్ ముందు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అర్ధనగ్న నిరసన- ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరచూరి రాజేంద్ర బాబు ,రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు




**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా:**తిరుపతి రూరల్ మండలం సాయి నగర్ గ్రామపంచాయతీ రెసిడెన్షియల్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రాందీ షాపును తక్షణమే లైసెన్స్ ను రద్దు చేయాలి ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరచూరి రాజేంద్ర బాబు , రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు డిమాండ్ చేశారు .తిరుపతి శ్రీ పద్మావతి బైరాగి పట్టెడ రోడ్డు నుండి అవిలాలకు పోయే దారిలో రెసిడెన్షియల్ ఏరియాలో మధ్య బ్రాందీ షాప్ పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ బ్రాందీ షాపుకు వ్యతిరేకంగా అర్ధనగ్న నిరసన నిర్వహించారు ఈ సందర్భంగా పరుచూరి రాజేంద్ర బాబు కత్తి రవి తిరుపతి రూరల్ సాయి నగర్ గ్రామపంచాయతీ లో తిరుమల తిరుపతి దేవస్థానం లో పనిచేస్తున్న ఉద్యోగులు పనిచేసే విశ్రాంతి తీసుకుంటున్న ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఇక్కడ నివాసం ఉంటున్నారని అదే పద్ధతులలో ఓ పక్క 50వేల మంది పైగా అప్పులు తీసుకుంటున్నటువంటి ఇండియన్ బ్యాంకు మరోపక్క 60 పడకల హాస్పిటల్ సుమారు మూడు స్కూల్లు ఇక్కడ నడుపుతున్నాయని ఇలాంటి ప్రాంతంలో బ్రాందీ షాప్ పెట్టడానికి ఎక్సైజ్ అధికారులు ఎలా అనుమతిని మంజూరు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు ఆవిలీల సాయి నగర్ చెందిన విద్యార్థులు స్కూలుకు కాలేజీకి వెళ్లాలంటే మందుబాబుల భయాందోళనకు గురవుతున్నారు మహిళలు రోజు వెయ్యి మంది అప్పులు కోసం ఇదే దారిలో వచ్చి బ్యాంకులో డివైడర్ పైన కూర్చుంటారని ఇక్కడ మద్యం తాగి రోడ్డు మీదనే విచ్చలవిడి గా అసాంఘిక చర్యలు పెరిగిపోయి శాంతి భద్రతలకు విగాథం కలిగే ప్రమాదం ఉన్నందున ఇక్కడ బ్రాందీ షాపు అనుమతిని రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎక్స్చేంజ్ అధికారులు చెప్పిన చూచిచూన్నట్టు వ్యవహరించడం సరైంది కాదని అందుకోసమే అసలు వారు పోరాటానికి పిలుపునిచ్చామని తెలియజేశారు. రాబోయే కాలంలో ఈ బ్రాందీ షాపుని ఇలానే నడిపితే స్థానిక నివాస ప్రజలను, విద్యార్థులను ఏకం చేసి ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షా కార్యదర్శి ఏ జయకృష్ణ ఎం రామకృష్ణ, ఏఐవైఎఫ్ నాయకులు తుండు మల్లికార్జున్ నాగరాజు శ్రీనివాసులు పట్టణ కార్యదర్శి పూర్ణ వీరబాబు మునేశ్వర్ విక్రం మనీ తదితరులు పాల్గొన్నారు..

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా

## నిర్వహించిన ఎస్ వి ఏ ప్రభుత్వ కళాశాల యాజమాన్యం....




**ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం:**స్థానిక ఎస్వీఏ ప్రభుత్వ కళాశాల, శ్రీకాళహస్తిలో తేదీ 7 3 2025న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై నాగరాజు నాయుడు ఉపన్యాసిస్తూ మహిళా అభివృద్ధి మరియు వారు సాధించిన విజయాల గురించి వివరిస్తూ విద్యార్థినులు వారి జీవితాలకు చక్కని గమ్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే నరసింహ వర్మ గారు మాట్లాడుతూ లింగ సమానత్వానికి మహిళాభివృద్ధికి తోడ్పాటు అందించిన వారిని చక్కని ఉదాహరణలతో వివరించారు. ఐ క్యు ఏసి కన్వీనర్ డాక్టర్ సి బాపనయ్య విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా అభివృద్ధి దేశాభివృద్ధికి మూల కారణం అని ఉద్బోధించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ డాక్టర్ ఎం తులసి మాట్లాడుతూ మహిళా దినోత్సవ ఆవశ్యకతను దాని చారిత్రక ప్రాధాన్యతను గురించి వివరించడం జరిగింది. అలాగే విద్యార్థినులు మునెమ్మ ,గీతాంజలి, భవాని వారి భావాలను ఉపదేశించారు. ఆ తరువాత వివిధ రకాల పోటీలలో విజేతలైన వారికి బహుమతి ప్రధానం ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత, సుభాషిని, రుద్రమదేవి, శివలక్ష్మి, డాక్టర్ మునయ్య, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ పరంధామయ్య , శ్రీమతి గిరిజమ్మ, శ్రీమతి గ్రీష్మ, డాక్టర్ చంద్రమౌళి, ఎస్ రాజేంద్రుడు, శ్రీ సాయి వెంకటేష్, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

# మహిళలు మానవాళికి దిక్సూచి

### - జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్





**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల:** (అటానమస్) ఎన్ సిసి యూనిట్ ఆధ్వర్యములో 9 తెలంగాణ ఎన్‌సిసి బెటాలియన్ ఆదేశాల మెరకు నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) గరిమా అగర్వాల్ ముఖ్య అతిథిగాలి హాజరయ్యారు.ఈ సందర్భభంగా ఎన్‌సి సి క్యాడెట్లకు విలువైన సూచనలిచ్చారు. మహిళలు మూడు రకాల స్వేచ్ఛలు పొందాలని పిలుపునిచ్చారు. భౌతిక స్వాతంత్ర్యం, ఆర్థిక స్వేచ్ఛ, భావోద్వేగ స్వేచ్ఛ ఉండాలనీ ఆకాంక్షించారు. అమ్మాయిలుఎన్ సి సి యూనిఫాం లో ఉండటాన్ని చూసి తన ఐ పి స్ రోజులను గుర్తుకు తెచ్చుకున్నారు.ఎన్‌సిసి ద్వారా ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలనీ పిలుపునిచ్చారు. భావి తరాలకు మహిళలు మార్గదర్శనం కావాలనీ సుచించారు. వివిధ జాతీయ స్థాయి ఎన్ సి సి క్యాంపుల్లో అద్భుత ప్రదర్శన చూపిన ఎన్ సి సి గర్ల్ క్యాడెట్లను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా జి సునీత ఎన్ సి సి గర్ల్ క్యాడెట్ల విజయాల గురించి, కాలేజీ మహిళా సాధికారత గురించి వివరించారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గరిమా అగర్వాల్ గారిని సన్మానించారు.ఈ కార్యక్రమములో కళాశాల ఎన్ సిసి కేర్ టేకర్ బి కృష్ణయ్య, పరీక్షల నియంత్రణాధికారి డా. గోపాల సుదర్శనం, లయన్ డా. మామిద్యాల శ్రీనివాస్, ఇతర అధ్యాపకులు, ఎన్ సి సి క్యాడెట్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు

## కమిషనర్ వసంత





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :** ప్రభుత్వ భూముల కబ్జాలకు పాల్పడివారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ వసంత హెచ్చరించారు. జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెం.673/పి 4 ఎకరాలు ప్రభుత్వ భూమిని బృహన్ పట్టణా ప్రకృతి వనానికి జిల్లా కలెక్టర్ గౌతం కేటాయించారు. ఈ ప్రభుత్వ భూమిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే లేఅవుట్ చేసి హద్దు రాళ్ళు వేశారు. ఈ విషయంపై గుర్తించిన కమిషనర్ వసంత ఆదేశంతో టీపీఎస్ స్రవంతి, జూనియర్ అసిస్టెంట్ ఆనంద్ మున్సిపల్ సిబ్బంది 673/పి లోని ప్రభుత్వ భూమిలో వేసిన హద్దురాలను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ వసంత మాట్లాడుతూ జవహర్ నగర్ ప్రజలకు తెలియచేయడం ఏమనగా ప్రభుత్వ స్థలాల్లో ఎటువంటి భూ కబ్జా దారుల నుండి కొనుగోలు చేసి మోసపోవద్దు అని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ భూముల యందు కబ్జాలకు పాల్పడితే చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు .ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ టిపిఎస్ స్రవంతి , జూనియర్ అసిస్టెంట్ పాండు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాధన చేస్తే విజయం సాధ్యమే

# బ్యాడ్మింటన్ ఆల్ ఇండియా నైన్త్ ర్యాంకర్ గగన

**విశ్వశాంతి విద్యార్థిని గగనకు ఎంఈఓ అభినందనలు**
**మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం**

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 07:**కృషి ఉంటే మనుషులు రుషులవుతారు... సాధన చేస్తే మనిషికి ఏదైనా సాధ్యమే... అనుకున్నది సాధించాలంటే కోరిక బలంగా ఉండాలి..అంటుంది విశ్వశాంతి విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న కొలిపినేని గగన శ్రీ.ఈ బాలిక బాల్ బ్యాడ్మింటన్ లో ఆల్ ఓవర్ ఇండియా నైన్త్ ర్యాంకర్.ఇప్పటివరకు 63 మ్యాచ్లలో పాల్గొన్న గగన జాతీయ స్థాయిలో రాణిస్తుంది.ఇటీవల జైపూర్ లో జరిగిన పోటీలో జాతీయ స్థాయి థర్డ్ ప్లేస్ సాధించింది.తెలంగాణ ప్రభుత్వము నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలో ప్రతిభ కనపరచడం ద్వారా మధ్యప్రదేశ్లో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో రాణించింది. లిఅండర్ 15 విభాగంలో హైదరాబాదులో జాతీయ స్థాయి పోటీల్లో డబుల్స్ లో మూడో స్థానం సాధించింది.గత ఏడాది వైజాగ్ లో ప్రథమ స్థానం,గర్ల్స్ డబుల్స్ విభాగంలో ప్రథమ స్థానం సాధించింది.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (ఎంఈఓ) నక్కా రాజేశ్వరరావు గగనతో మాట్లాడారు.

ఎంఈఓ: ఏ క్లాస్ చదువుతున్నావ్?.
గగన : విశ్వశాంతి విద్యాలయంలో పదవ తరగతి.
ఎంఈఓ: కుటుంబ నేపథ్యం?.
గగన : తండ్రి కొలపనేని
అనిల్ కుమార్ సాఫ్ట్వేర్ ఇంజనీర్. తల్లి సువర్ణ సుధారాణి ఏపీ జెన్కో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.
**ఎంఈఓ** :బ్యాట్మెంటన్లో ఎన్ని సంవత్సరాలుగా సాధన జరుగుతుంది?.
గగన: హైదరాబాదులో భాస్కర్ బాబు బ్యాడ్మింటన్ అకాడమీ లో గత 4 సంవత్సరాలుగా శిక్షణ పొందుతున్న.





ఎంఈఓ: ఇప్పటివరకు ఏ రాష్ట్రాలలో ఆడావు?
గగన: హర్యానా, పంజాబ్, గోవా ,ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ తదితరచోట్ల మొత్తం 63 టోర్నమెంట్లో పాల్గొనడం జరిగింది.అండర్ 17 లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ విన్నర్ ఈ సంవత్సరం తెలంగాణ స్కూల్ గేమ్స్ విభాగంలో థర్డ్ ప్లేస్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికై మధ్యప్రదేశ్లో పోటీల్లో పాల్గొన్న.
ఎంఈఓ: నీకు ర్యాంక్ ఎవరు ఇస్తారు?
గగన: బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ర్యాంకులు ప్రకటిస్తుంది.
ఎంఈఓ: ప్రస్తుతం నీ ర్యాంక్ ఎంత?.
గగన: గతంలో ఆల్ ఓవర్ ఇండియా 25 ర్యాంక్. ప్రస్తుతం అండర్ 17 విభాగంలో 9వ స్థానంలో ఉన్నాను.
ఎంఈఓ: నీ లక్ష్యం ఏంటి?.
గగన: ఇండియాలో బ్యాడ్మింటన్ లో ఫస్ట్ ప్లేస్ సాధించాలి. ఒలంపిక్స్ లో పాల్గొనాలి అనే లక్ష్యంతో
రోజుకు 8 గంటలపాటు ప్రాక్టీస్ చేస్తున్న.
ఎంఈఓ: ప్రాక్టీస్ ఎలా ఉంటుంది?.
గగన: ఉదయం 4:30 గంటలకు గ్రౌండ్ కి ఫిట్నెస్ నిమిత్తం, 8 గంటలకు బ్రేక్ ఫాస్ట్ చేసి జిమ్ కి . ఆ తర్వాత అకాడమీలో శిక్షణ ఉంటుంది.
ఎంఈఓ:ఫిట్నెస్ కొరకు ఫుడ్ హ్యాబిట్స్, డైట్ డైట్ ఎలా ఉంటాయి?.
గగన: బ్రౌన్ రైస్ , ఎగ్స్, మొలకలు, రాగి జావా, పచ్చి కాయ కూరలు( కొన్ని ). జ్యూస్, ఫ్రూట్స్, కొన్ని రకాల గింజలు, డ్రై ఫ్రూట్స్..
ఎంఈఓ : బ్యాడ్మింటన్ నేర్చుకోవడానికి సంవత్సరానికి ఎంత ఖర్చు అవుతుంది?.
గగన: రూ.4 లక్షలు నుంచి 5 లక్షలు ఖర్చు అవుతుంది.
ఎంఈఓ: స్పాన్సర్స్ ఉన్నారా?.
గగన: ముప్ప కన్స్ట్రక్షన్ కంపెనీ ఆర్థిక సహాయం అందజేస్తుంది. ఇతరులు కూడా ముందుకు వస్తున్నారు.
ఎంఈఓ: టెన్త్ ప్రిపరేషన్ ఎలా ఉంది?
గగన: పరీక్షలకు ఇంకా పది రోజులు సమయం. అయినా లక్ష్యసాధనలో భాగంగా ఒక పూట స్కూల్ కి, రెండో పూట బ్యాడ్మింటన్ ప్రాక్టీస్ చేస్తున్నా.
ఎంఈఓ: ఆల్ ది బెస్ట్!.
నీ లక్ష్యం నెరవేరాలని, ఒలంపిక్స్ లో రాణించాలని ఆశిస్తున్నా. నీకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

# పారిశుద్ధ కార్మికులు భిక్షాటన

**మూడు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మాసాయిపేట్ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు**
**నిత్యం గ్రామన్ని పరిశుభ్రంగా ఉంచే పారిశుద్ధ కార్మికులకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో నేడు మండల కేంద్రంలో భిక్షాట చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు**
**అన్ని వర్గాల ఉద్యోగులకేమో మొదటి తారీకున జీతాలు, గ్రామపంచాయతీలో చెత్తాచెదారం తీసివేస్తున్న మాపైకెందుకు శీతకన్ను, అని ఆవేదన వ్యక్తం చేస్తున్న పారిశుధ్య కార్మికులు**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 07:**వివరాలకు వెళితే మాసాయిపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు గ్రామంలో వీధుల గుండా తిరుగుతూ భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. గత మూడు నెలలుగా జీతాలు లేక ఇంట్లో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నిత్యం గ్రామానికి సేవ చేస్తున్నాం అయినా మమ్మల్ని పట్టించుకునే నాధుడు లేరని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు . అన్ని వర్గాలకు సంబంధించిన జీతాలు మొదటి తారీకు రోజే వేస్తున్న ప్రభుత్వము నిత్యం గ్రామంలో చెత్తాచెదారం తీసి వేస్తున్న మాకు ఎందుకు జీతాలు సరిగ్గా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు మాకు ఇల్లు గడవాటం కూడా కష్టంగా ఉందని ప్రభుత్వం మా పరిస్థితిని అర్థం చేసుకొని ప్రతినెలా జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో నిరసనను ఉద్ధృతం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాగరాజు, శివ నర్సింలు, కుమారు, మంజుల, యాదిగిరి లు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన మౌలాలి

## కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మల్కాజ్గిరి మౌలాలి:**మల్కాజ్గిరి పరిధిలో షాదుల్లా నగర్ చిల్లా దగ్గర నుండి షఫీ నగర్ మస్జిద్ వరకు జరిగే సిసి రోడ్డు పనులను మౌలాలి కార్పొరేటర్ సునీత శేకర్ యాదవ్ నేడు కాలనీవాసులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఆరు నెలల క్రితం మైనారిటీ సంక్షేమ నాయకుడు కుదుస్ అభ్యర్థన మేరకు మౌలాలి ప్రజలు జెడ్ టీ ఎస్, తార్నాక వెళ్లడానికి ఉపయోగించే రహదారి అయిన చిల్లా బిమస్జిద్ రోడ్డు గుంతలతో ఉండి కంకర తేలి చాలా దయనీయ పరిస్థితుల్లో ఉందని ,ఇది బీటీ రోడ్డు అని ,దీనిని సీసీ రోడ్డు చేయాల్సిందిగా



కుద్దుస్ కార్పొరేటర్ ను కొరగా కార్పొరేటర్ అధికారులతో కలిసి పర్యటించి ప్రతిపాదనలు చేసి సాంక్షన్ చేయించడం జరిగింది. ఇది సీసీ రోడ్డు అవడం మూలాన మౌలాలి ప్రజలే గాక మిగతా డివిజన్ల ప్రజలు కూడా ఈ దారిని ఉపయోగించి తార్నాక అలాంటి ప్రదేశాలకి సునాయా సంఘ చేరుకోవడం జరుగుతుంది.ఈ రోడ్డును అన్ని కాలనీవాసులు ఎక్కువగా ఉపయోగించడం జరుగుతుంది అని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ గారితో పాటు మైనారిటీ సంక్షేమ నాయకుడు కుద్దూస్ ,రజాబ్, అలీ ,లతా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**మన ప్రజా ప్రతినిధి//మద్దూరు మార్చి7:**మద్దూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల లోని మహిళా అధ్యాపకులకు, విద్యార్థినిలకు ఆట పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ మహిళలు సాంఘిక, ఆర్థిక రంగాల్లో మహిళా సాధికారత సాధించాలని అన్నారు,మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కితేనే నిజమైన మహిళా దినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సత్యమ్మ, మణెమ్మ,సవిత,గ్రీష్మచందన,జనార్దన్,నసీర్,ఈశ్వరయ్య,బాలరాజ్,నవీన్,అఖిలేంద్ర,పాల్గొన్నారు.

# కనీస మద్దతు ధర స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు చేయాలి

**కొప్పోజు సూర్యనారాయణ ఏఐకే ఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు**

**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేరేడుచర్ల మండల మహాసభ బోడలదిన గ్రామంలో కత్తి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారంనాడు జరిగింది.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు కొప్పోజు సూర్యనారాయణ మాట్లాడుతూ కనీసం మద్దతు ధరల చట్టాన్ని చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత నాలుగు ఏళ్లుగా రైతులు రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ఉద్యమిస్తుంటే, సమస్యలు పరిష్కరించే బదులు మోడీ ప్రభుత్వం రైతాంగని దొంగ దెబ్బతీస్తున్నారు. గతంలో వెనక్కి తీసుకున్న నల్ల మూడు చట్టాల కన్నా ప్రమాదకరమైన ముసాయిదాను జాతీయ విధాన చట్రంను మోడీ ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ జాతీయ విధానం వల్ల కార్పోరేట్ శక్తులకు ఈ మార్కెట్ విధానం అనుకూలంగా మారుతుందని దీనివలన రైతాంగం నష్టపోయే పరిస్థితి ఉందని. ఈ జాతీయ



మార్కెట్ విధానాన్ని రైతాంగం మొత్తం ముక్తకంఠంతో వ్యతిరేకించాలని వారు పిలిపించారు,తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని, యాసంగి పంటకు ఇచ్చే రైతు భరోసాని రైతుల ఖాతాల్లో జమ చేయాలని, సన్నధాన్యానికి ఇచ్చే బోనస్సు 500 రూపాయలను రైతుల అకౌంట్లో జమ కాలేదని తక్షణ మే జమ చేయాలని వారు కోరారు. ఈనెల 15న హుజూర్నగర్ లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహాసభ జరుగుతున్నట్లు వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు, మండల రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కాటికోల వెంకన్న,రైతు సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పన రాంరెడ్డి,యల్లబోయిన వెంకన్న,దామరచర్ల సైదులు,సిరసనగండ్ల శ్రీను పాల్గొన్నారు

# ఘనంగా ప్రాథమికోన్నత పాఠశాల లో స్వయంపాలన దినోత్సవం



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 07:**మెదక్ జిల్లా చేగుంట పరిదిలోని చిన్నశివనూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ఆధ్వర్యంలో స్వపరిపాలన దినోత్సవం సంబరాలు అంబరాన్ని అంటినయ అన్నట్టుగా జరిగాయి. విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ఉదయం నుండి తరగతులు నిర్వహించడం,కన్నుల పండుగగా జరిగింది హెచ్ ఎం గా ఫర్హాన్ అలీ,ఉపాధ్యాయులుగా అంకిత్, శ్రావణ్, నరేందర్, కిరణ్, ఐశ్వర్య,పల్లవి వ్యవహరించారు.పాఠశాలలోని ఉపాధ్యాయులు రాములు,చక్రధర్,సుధాకర్,రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్, రాజు తరగతుల నిర్వహణ పర్యవేక్షించడం జరిగింది. తరగతి నిర్వహణ, మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చక్కగా నిర్వహించినవారికీ ఉత్తమఉపాధ్యాయ అవార్డులు ఇవ్వడం జరిగింది.

# చలివేంద్రం(త్రాగునీరు) కేంద్రాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమీషన్







**మనప్రజాప్రతి నిధి//అక్కర్ పేట్ భూంపల్లి మండల్ :**అక్కరుపేట-భూంపల్లి,గ్రా,మం సిద్దిపేట,జిల్లా ఈరోజు అక్కరుపేట-భూంపల్లి మండల కేంద్రం లో భూంపల్లి ఆటో యూనియన్ వారి ఆధ్వర్యం లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి దానిని ప్రారంభించడానికి' ""ముఖ్య అతిథులుగా""' రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమీషన్ చైర్మన్ ".శ్రీ.బక్కి వెంకటయ్య"గారిని ఆహ్వానించగా వారు హాజరు అయి ఈరోజు చలివేంద్రాన్ని ప్రారంభించారుఈ కార్యక్రమం లో వెంకటయ్య గారు మాట్లాడుతూ భూంపల్లి ఆటో యూనియన్ వారు వెసవి కాలాన్ని ఉద్దేశించి తీసుకున్న నిర్ణయం మంచి మానవతా కోణం అని,కొరియడదగిన విషయం అని అభినందించారు.ఈ కార్యక్రమం లో వెంకటయ్య గారితో పాటు అక్కరుపేట-భూంపల్లి మాజీ సర్పంచ్ స్వరూప-బుచ్చయ్య,భూంపల్లి మాజీ ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్,భూంపల్లి ఆటో యూనియన్ సభ్యులు,ఇతరులు అక్కరుపేట-భూంపల్లి మండల ఆటో డ్రైవర్లు,పాపని సందీప్ ఇతరులు ఉన్నారు.